# వెలిచేరు యు.జి.పాలెం నుండి వాడపల్లికి టీడీపీ శ్రేణులు పాదయాత్ర



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు నాల్గవసారి ప్రమాణ స్వీకారం చేయడంతోపాటు కొత్తపేట ఎమ్మెల్యేగా బండారు సత్యానందరావు భారీ మెజారిటీతో గెలిచిన సందర్భంగా గురువారం టీడీపీ శ్రేణులు పాదయాత్ర నిర్వహించారు. వెలిచేరు యూజీ పాలెం నుండి వాడపల్లి వెంకటేశ్వరస్వామి సన్నిధికి 10 కిలోమీటర్ల మేర 200 మంది టీడీపీ శ్రేణులు గోవిందనామం చేస్తూ కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న సన్నిధికి చేరుకుని మొక్కుబడి తీర్చుకున్నారు. పాదయాత్రగా వస్తున్న టీడీపీ శ్రేణులుకు మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు ఆత్రేయపురంలో ఘనస్వాగతం పలికి వారితో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్‌రాజు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని, ప్రజలు ఇచ్చిన తీర్పుతో ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కవల సత్తిబాబు, మండల బీసీ సెల్ అధ్యక్షులు అయినం నాగరాజు, సీనియర్ నాయకులు మిద్దె శ్రీరామమూర్తి, అయినం అప్పారావు, వెంకట్రావు, కొండేటి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.


17వ
సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం,14 జూన్ 2024




# పెండ్యాల పంపింగ్ స్కీం ద్వారా ఆయకట్టుకు సాగునీరు విడుదల

-ప్రతి చేనుకు నీరు.. ప్రతి ఒక్కరికీ పని అనే నినాదంతో ముందుకు వెళతాం

-నియోజకవర్గం సమస్యల పరిష్కారం, అభివృద్ధికి కృషి చేస్తా -మంత్రి కందుల దుర్గేష్





**నిడదవోలు, మేజర్‌న్యూస్ :** సమాజానికి అన్నం పెట్టే రైతుకు సాగునీరు అందించే కార్యక్రమంలో మంత్రి హోదాలో తొలిసారిగా పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నాననిరాష్ట్రమంత్రికందుల దుర్గేష్ పేర్కొన్నారు. గురువారంనిడదవోలు మండలం సీతంపేటలో " పెండ్యాల పంపింగ్ స్కీం" ఎత్తిపోతల పథకం ద్వారా ఆయకట్టు రైతాంగానికి సాగునీరు అందించే కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పాల్గొని సాగునీరు విడుదల చేశారు. ఈసందర్భంగామంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ మంత్రిగా ప్రమాణ స్వీకారంచేసితొలిసారిగా నియోజకవర్గానికి విచ్చేసి మొట్టమొదటిగా రైతులకు సాగునీటిని అందించే కార్యక్రమంలో పాల్గొనటం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ ప్రభుత్వం హయంలో ప్రతి చేనుకు నీరు.. ప్రతి ఒక్కరికీ పని అనే నినాదంతో ముందుకు వెళతామని రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మంత్రి వర్యులు కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. సుదీర్ఘఅనుభవంఉన్ననారాచంద్రబాబునాయుడు నాయకత్వాన్ని, ఆశయ సాధనకు కట్టుబడి ఉండాలనే ధృఢ సంకల్పం కలిగిన పవన్ కళ్యాణ్‌పై అచంచలమైన విశ్వాసంతో దేశ ప్రధాని నరేంద్ర మోడీ మద్దతు కలిగిన కూటమిని ప్రజలు అధికారంలోకి తీసుకుని రావడం జరిగిందన్నారు. ప్రజలు చూపెట్టిన ఆకాంక్షల మేరకు ఈ ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. జల వనరుల పథకాలు ఏర్పాటు చెయ్యడం కాకుండా వాటి నిర్వహణ కొరకు తగిన జాగ్రత్తలు తీసుకొని వెళ్ళడం అత్యంత కీలకం అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయంలో ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్వహణ, కాలువలలో పూడిక తీత పనులకు తగిన మరమ్మత్తులు చెయ్యకపోవడం వల్ల చివరి భూములు వరకు సాగునీరు అందించే క్రమంలో ఇబ్బందులు ఎదురైన విషయాన్ని మంత్రి దుర్గేష్ ప్రస్తావించారు. రానున్న రోజుల్లో సాగు చేసే చేనుకి సజావుగా నీరు అందేలా, ప్రతి ఒక్కరికీ పని కల్పించే విధంగా మన ప్రభుత్వము పని చేస్తుందని మంత్రి హామీఇచ్చారు. ఆ క్రమంలో ఇరిగేషన్ కాలువల నిర్వహణ కోసం ప్రత్యేకంగా దృష్టిసారిస్తామన్నారు. మంత్రిగా క్యాబినెట్ సమావేశంలో పాల్గొని ఇటువంటిసమస్యలనుప్రస్తావించి, సానుకూల మైన నిర్ణయాలు తీసుకునే విషయంలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్ళడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. బూరుగుపల్లి శేషారావు వంటి అపార అనుభవం నాయకులు, తదితరులతో కలిసి పని చేస్తూ నియోజక వర్గం సమస్యలు పరిష్కారం కోసం పని చెయ్యడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అధికారులు నిర్లిప్త వైఖరిని విడనాడి, చేపట్టవలసిన పనుల విషయంలో తగిన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు రావాలని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. ప్రజా సమస్యలుపరిష్కారం కోసం అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని, ప్రభుత్వ పక్షాన తగిన సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉంటానని చెప్పారు. పెండ్యాల పంపింగ్ స్కీమ్ ద్వారానిడదవోలు పెరవలి మండలాల్లోని 14 గ్రామాలలోని 6,626 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించడం ఎంతో సంతోషంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. తొలుత రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసి మొదటిసారిగా నిడదవోలు నియోజకవర్గానికి విచ్చేసిన కందుల దుర్గేష్‌కునాయకులు,కార్యకర్తలు, పలువురు అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలు దేవాలయాల్లోమంత్రిపూజాకార్యక్రమాలునిర్వహించారు.

ఈకార్యక్రమంలోమాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు, ఇరిగేషన్‌శాఖ ఈఈ ఎం.దక్షిణమూర్తి,డీఈవి.సత్యదేవ, జేఈ ఎస్.కిరణ్ కుమార్, స్థానిక నాయకులు మునికోటి దుర్గారావు,ఉండిశ్రీను,స్థానిక రైతులు,గ్రామప్రజలు కోయిశ్రీను,బొంబోతు త్రినాథ్ ( బుజ్జిబాబు)పూటి వెర్రిబాబు,యర్రంశెట్టి మురళీకృష్ణ, శనగన నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటిన్‌ను పరిశీలించిన మున్సిపల్ కమీషనర్



**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం పెద్దాపురం పెద్దాపురం పురపాలక సంఘ పరిధిలో మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న అన్నా క్యాంటిన్‌ను మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి పరిశీలించారు. ఆమె వెంట మున్సిపల్ డిఇ ఆదినారాయణ, శానిటరి ఇన్‌స్పెక్టర్ దావీదురాజు, పలువురు మున్సిపల్ అధికారులు, తదితరులు ఉన్నారు.

## నేడు పంచాయతీలలో ప్రత్యేక పారిశుద్య కార్యక్రమాలు

- డిఎల్‌పిఓ బాలామణి



**పెద్దాపురం,మేజర్‌న్యూస్:** పెద్దాపురం డివిజన్ పరిధిలోని 213 పంచాయతీలలో జిల్లా పంచాయతీ అధికారిణి భారతి సౌజన్య ఆదేశాల మేరకు శుక్రవారం పంచాయతీలలో ప్రత్యేక పారిశుద్య కార్యక్రమాలు చేపట్టాలని డివిల్‌పిఓ ఎం.బాలామణి పంచాయతీ సెక్రటరీలను ఆదేశించారు. ఈ మేరకు ఆయా పంచాయతీల కార్యదర్శుల ఆధ్వర్యంలో కచ్చా, పక్కా, మరియు అండర్‌గ్రౌండ్ కాలువలు గుర్తించి, కాలువలలో నీరు ప్రవహించేలాగున సిల్టు తొలగించాలని, రోడ్లకిరువైపుల పిచ్చి మొక్కలు తొలగించి, పారిశుద్య పనులు నిర్వహించాలని, రోడ్లు శుభ్రం చేయడం, కాలువలలో పూడిక తీయడం, దోమల నివారణకు చర్యలు చేయాలని పంచాయతీ సెక్రటరీలకు సూచించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమాలను మండల విస్తరణాధికారులు పర్యవేక్షించాలని డివిల్‌పిఓ సూచించారు.

## కాపు కళ్యాణ మండపం పనులు పరిశీలన



**సామర్లకోట, మేజర్‌న్యూస్ :** సామర్లకోట మున్సిపాలిటీ లోని అసంపూర్తిగా నిలిచిపోయిన కాపు కళ్యాణ మండపాన్ని గురువారం సాయంత్రం మున్సిపల్ కమిషనర్ జె రామారావు తెదేపా, జనసేన నాయకులతో కలిసి పరిశీలించారు. ఉదయం పెద్దాపురంలో ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన క్రమంలో మున్సిపల్ కమిషనర్ రామారావు మున్సిపల్ కార్యలయం చెంతనే ఉన్న కళ్యాణ మండపం పరిస్థితిని పరిశీలించారు. ప్రారంభం కాకుండానే సిద్ధిలావస్తకు చేరుకుంటున్న మరుగుదొడ్లు, ముఖద్వారాం, ఎవరూ పట్టించికోక పోవడంతో అపరిశుభ్రంగా ఉన్న పరిస్థితిని వారు గమనించారు. గత అయిదేళ్ల కాలంలో ఈకళ్యాణమండపంనిర్లక్యానికి గురవడంతో నిరూపయోగంగా మారిందని తెదేపా, జనసేన నాయకులు ఆరోపించారు. కాగా కళ్యాణ మండపం మిగిలిన పనులు వెంటనే పూర్తి చెయ్యాలని ఈ సందర్భంగా కమిషనర్ ఇంజనీరింగ్ సెక్టేటరీ సాగర్, అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ అధికారులతో పాటు తెదేపా నాయకులు అడబాల కుమారుస్వామి, బడుగు శ్రీకాంత్, కంటే జగదీశ్, బలుసు వాసు, జనసేన నాయకులు సరోజ వాసు, అత్తిలి కృష్ణ, పిట్టా జానకి రామారావు, తుమ్మల ప్రసాద్, తుమ్మల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

-యూనియన్ బ్యాంక్ డిజిఎం



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** బ్యాంకులు అందిస్తున్న రుణాలు, ఇతర పథకాలను ఉపయోగించుకుని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని యూనియన్ బ్యాంక్ డిప్యూటీ రిజనల్ హెడ్ జి ఎల్ వి ఎస్ ఎస్ ఎల్ నాగేశ్వర్, మున్సిపల్ కమిషనర్ జె రామారావు లు పిలుపునిచ్చారు. సామర్లకోట మున్సిపల్ మెప్మా కార్యాలయంలో పట్టణ పరిధిలో లోని మహిళా సంఘాల నాయకులు, మెప్మా సిబ్బందికి మహిళా సాధికారత, ఆర్థిక లావాదేవీల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.దానిలో అతిధులు మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ మహిళాసంఘాలకు అనేక పథకాలను అందిస్తుందన్నారు. వాటిని ఉపయోగించుకుని మహిళలు ఆర్థికంగా నీలాదొక్కు కోవాలన్నారు. మహిళలకు ప్రత్యేక భీమా పథకాలను అందిస్తున్నందున ఈ సేవలను పొందాలన్నారు. ఇంకా బ్యాంక్ ద్వారా అందిస్తున్న పలు సేవలను వారు మహిళలకు వివరించి అవగాహన కల్పించారు. కార్యక్రమం లో మెప్మా సిఎం ఎం సుజాత, కాకినాడ లీడ్ బ్యాంక్ సిబ్బంది, యూనియన్ బ్యాంక్ రిజనల్ బ్యాంక్ అధికారులు, మెప్మా సిబ్బంది, మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనుల ఆకస్మిక తనిఖీ

– శానిటరీ సెక్రటరీకి షోకాజ్ – చెత్తరోడ్లపై వేస్తే జరిమానా

– స్పష్టం చేసిన కమిషనర్



**కాకినాడ, మేజర్ న్యూస్ :** చెత్తను రోడ్లు, డ్రైనేజీలలో వేస్తే జరిమానా విధిస్తామని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు హెచ్చరించారు. గురువారం ఆయన కాకినాడ నగరంలో పారిశుద్ధ్య పనులను ఆకస్మిక తనిఖీ చేశారు. జగన్నాధపురం, ఏటిమొగ సినిమా రోడ్, శ్రీరామ్ నగర్ ప్రాంతాలలో ఎంహెచ్ఓ డాక్టర్ పృధ్వి చరణ్ తో కలిసి పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. కొన్నిచోట్ల చెత్తను రోడ్లపై వేయడాన్ని గుర్తించారు. ఇంటింటికి చెత్త సేకరణ కోసం డస్ట్ బిన్లను సమకూర్చి ఇళ్ల వద్దకే పారిశుద్ధ్య సిబ్బందిని పంపిస్తున్నా... చెత్తను ఇలా రోడ్లపై వేయడమేమిటని ప్రశ్నించారు. మరోసారి ఇలా పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆయా ప్రాంతాల శానిటరీ ఇన్స్పెక్టర్లు సెక్రటరీలను ఆదేశించారు. చెత్తను రోడ్లపై వేసేవారికి పెనాల్టీ విధించాలని సూచించారు. పలు ప్రాంతాలలో పారిశుద్ధ్య నిర్వహణలో లోపాలను గుర్తించారు. ఇందుకు బాధ్యులైన ఓ శానిటరీ సెక్రటరీకి షోకాజ్ నోటీస్ ఇవ్వాలని ఎం.హెచ్.ఓ. ను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మెరుగైన పారిశుద్ధ్య సేవల కోసం నగరపాలక సంస్థ తరఫున ఎన్నో పాలనా సంస్కరణలు అమలు చేస్తున్నామన్నారు. ప్రధానంగా ఇంటింటికి చెత్త సేకరణ కోసం హూపర్ టిప్పర్ వాహనాలను ఏర్పాటు చేశామని, కార్మికులే ఇళ్ల వద్దకు వచ్చి చెత్తను తీసుకువెళుతున్నారన్నారు. ఇలాంటి సమయంలో ప్రజలు కూడా తగిన సహకారం అందించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ప్రజలు పారిశుధ్ధ్యవిభాగం మధ్య సమన్వయం ఉంటే మరిన్ని మెరుగైన సేవలు అందించగలమని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పలు మస్తరు కేంద్రాలను కూడా కమిషనర్ సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎం.హెచ్.వో. డాక్టర్ పృధ్వి చరణ్, శానిటరీ సూపర్వైజర్ రాంబాబు, శానిటరీ ఇన్స్పెక్టర్ ధర్మాజీ, ఆయా సచివాలయ శానిటరీ సెక్రటరీలు ఉన్నారు.

## రైతు స్థాయిలో విత్తన ఉత్పత్తి, విత్తన శుద్ధిపై అవగాహన కార్యక్రమం



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** జిల్లా వ్యవసాయ శాఖ మరియు రిలయన్స్ ఫౌండేషన్ సంయుక్తా ఆధ్వర్యంలో పెద్దాపురం మండలం కాంద్రకోట గ్రామలలో విత్తన ఉత్పత్తి మరియు విత్తన శుద్ధి వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కట్టమూరు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ స్రవంతి పాల్గొని విత్తన శుద్ధికి సంబంధించి ఒక కేజీ విత్తనానికి 8 గ్రాములు సుడోమోనస్ కలిపి 24 గంటల ఉంచి తరువాత పొలంలో ఎద జల్లుకోవచ్చునని తెలిపారు. రైతులు విత్తన శుద్ధి చేయడం ద్వారా వరి పొలంలో తొలి దశలో ఆశించే వేరు కుళ్ళు తెగులు, అగ్గి తెగులు, మాగుడు తెగులు మొదలైన టువంటి తెగుళ్లను చాలావరకు విత్తన శుద్ధి చేసుకోవడం వలన తగ్గించుకోవచ్చునని తెలియజేశారు. రైతులు విత్తన ఉత్పత్తి కార్యక్రమం ద్వారా రైతులు సొంతంగానే విత్తనాలు తయారు చేసుకోవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ జిల్లా మేనేజర్ బర్రె నాగేశ్వరరావు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి 150 మంది రైతులను "డిజిటల్ ఫామ్ స్కూల్" ఏర్పాటు చేసి వారికి ప్రతిరోజు వాతావరణం గురించి మరియు పంటలలో వచ్చే చీడపీడల గురించి ప్రతిరోజు వాయిస్ మెసేజ్ ద్వారా మరియు వాట్సాప్ గ్రూప్ లు ఏర్పాటు చేసి వాట్సాప్ ద్వారా ఈ విధమైన సమాచారంను రైతులకు అందించడం జరుగుతుంది అని మరియు రైతులు తమ పంటలలో గాని పశువుల గురించి గానీ వాతావరణం గురించి గానీ ఏ విధమైన సమస్య ఉన్న రిలయన్స్ ఫౌండేషన్ వారి టోల్ ఫ్రీ నెంబర్ "1800 419 8800" కి ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం 7:30 గంటల వరకు ఫోన్ చేసి సమాచారంను పొందవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామం లోని రైతులు జె సత్యనారాయణ, కె సీత బాబు, అక్కిశెట్టి కలికి మూర్తి మరియు గ్రామంలోని రైతులు మరియు విఏఏ సత్తిబాబు మరియు రిలయన్స్ ఫౌండేషన్ సిబ్బంది యు రమేష్ బాబు పాల్గొన్నారు.

# మానవ సేవయే మాధవ సేవ

-ఉమర్ ఆలీషా పీఠాధిపతి డా.ఉమర్ ఆలీషా



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** మానవసేవయే మాధవ సేవ అని శ్రీ విశ్వవిజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠాధిపతి ఉమర్ ఆలీషా అన్నారు. గురువారం ఉదయం స్థానిక శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నూతన ఆశ్రమ ప్రాంగణం లో పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా స్వామి వారి అధ్యక్షతన నిర్వహించబడిన సేవా కార్యక్రమంలో పీఠం నూతన ఆశ్రమం, పురాతన ఆశ్రమం లో 18 విభాగాలలో సేవలు అందిస్తున్న 153 మహిళలకు పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా చేతులు మీదుగా చీరలు పంపిణీ చేశారు. ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ మరియు కైండ్ నెస్ సొసైటీ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. తాడేపల్లిగూడెం వాస్తవ్యులు గట్టెం సూర్యనారాయణ శ్రీమతి నాగమణి దంపతుల కుమారుడు కైండ్ నెస్ సొసైటీ అధ్యక్షులు మరియు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా లయన్స్ గవర్నర్ గట్టెం మాణిక్యాల రావు శ్రీమతి సరోజని దంపతుల సౌజన్యంతో చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం విశ్వేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పీఠం కన్వీనర్ శ్రీ పేరూరి సూరిబాబు, పశ్చిమ గోదావరి జిల్లా కన్వీనర్ ఏఎన్ వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే చినరాజప్ప



**పెద్దాపురం,మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌ముఖ్యమంత్రిగానాలుగోసారి ప్రమాణ స్వీకారంచేసి,గురువారంసాయంత్రం రాష్ట్ర బాధ్యతలు చేపట్టిన నారా చంద్రబాబు నాయుడు ను పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప కలిసి శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు.రాష్ట్రఅభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని ఈ సందర్భంగా రాజప్ప పేర్కొన్నారు

## పి.గన్నవరం నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తా

-ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ



**పి.గన్నవరం,మేజర్‌న్యూస్ :** పార్టీల ప్రమేయం లేకుండా ప్రజలందరినీ కలుపుకొని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు పి. గన్నవరం క్యాంపు కార్యాలయం వద్ద ఆయనను తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కన్వీనర్ నామన రాంబాబు, తెదేపా నాయకులతో కలిశారు. ఈ సందర్భంగా రాంబాబు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన సందర్భంగా ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ను సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. పి.గన్నవరం ఎమ్మెల్యేగా ఎన్డీఏ కూటమి నుండి పోటీ చేసిన గిడ్డి సత్యనారాయణ తిరుగులేని మెజార్టీ సాధించారని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణకు పూర్తి సహకారం అందిస్తామని రాంబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్ బాబు, జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు శిరిగినీడి వెంకటేశ్వరరావు, తెదేపా నాయకులు సంసాని పెద్దిరాజు, కుంపట్ల నాయుడు, శేరు శ్రీను, బోరు సత్యనారాయణ, గుడాల రమణ, బొరుసు శేఖర్, పెదపూడి రాము, పెచ్చెట్టి ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## సత్తెమ్మ అమ్మవారిని దర్శించుకున్న భక్తులు

- పచ్చిపాల వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మహాన్నదానం
- పాల్గొన్న పలు గ్రామాల ప్రజలు





**పెద్దాపురం రూరల్,మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, గోరింట గ్రామంలో పచ్చిపాల వారి ఇలవేల్పు అయిన శ్రీశ్రీ సత్తెమ్మ అమ్మవారి గుడి వద్ద (మల్లాం గోరింట గ్రామాల మధ్య అప్పలమ్మదొడ్డి వద్ద వెలసియున్న) పచ్చిపాల వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గురువారంఉదయం 10గంటల నుంచి మహాన్నదానం కార్యక్రమం పచ్చిపాల వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది. ముందుగా పచ్చిపాల వారి కటుంబ సభ్యులు శ్రీ సత్తెమ్మ అమ్మవారినిదర్శించుకునిప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గోరింట, మల్లాం, గోవిందరాజుపాలెం, సుబ్బారాయుడు పేట గ్రామాలే కాకుండా పరిసర ప్రాంతాల భక్తులు పాల్గొని అమ్మవార్కి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పచ్చిపాల వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన గోరింట,మల్లాం,గోవిందరాజు పాలెం, సుబ్బారాయుడు పేట గ్రామ ప్రజలతో పాటు పలువురికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

తూర్పుగోదావరి
శుక్రవారం
14 జూన్ 2024



# జనసేన పార్టీతోనే పిఠాపురం అభివృద్ధి

- జనసేన పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ పిల్లా శ్రీధర్



**గొల్లప్రోలు, మేజర్‌న్యూస్ :** ఎన్డీఏ ప్రభుత్వంలో పిఠాపురం శాసనసభ్యుడు పవన్ కళ్యాణ్ క్యాబినెట్లో కీలక మంత్రి పదవులు చేపట్టడంపై పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ పిల్లా శ్రీధర్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి శుభాకాంక్షలు తెలియపరిచారు. ఈ సందర్భంగా డాక్టర్ పిల్లా శ్రీధర్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు మంత్రి పవన్ కళ్యాణ్‌ని ఆరాధ్య దైవంగా భావిస్తున్నారన్నారు. జనసేన తోనే నియోజకవర్గ అభివృద్ధి ఆశిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో అనేక సమస్యలు గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టి రైతులను ఇబ్బందులకు గురిచేసిందన్నారు. అలాగే ఎంతోమందికి సీఎం రిలీఫ్ ఫండ్ కూడా జగన్ ప్రభుత్వం అందించలేకపోయింది అన్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్ర పురోగతి చెందుతుందని డాక్టర్ పిల్లా శ్రీధర్ పేర్కొన్నారు.

# అంతర పంటను పందులు ధ్వంసం చేయడంపై రైతులు వినతి



**అంబాజీపేట, మేజర్‌న్యూస్ :** మాచవరం గ్రామ పంచాయతీలో పందుల బెడద ఎక్కువగాఉందని వాటివలన రైతులకు అంతరపంట నష్టం జరుగుతుందని పంచాయతీ సిబ్బందికి రైతు సంఘం నాయకులు వినతిపత్రం అందచేసారు.

ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పందుల వలన అంతర పంటలకు అపార నష్టం జరుగుతుందని, దీనివలన రైతులకు ఆర్ధికంగా నష్టపోతున్నా రని, పందలను నివారించేందుకు చర్యలు తీదుకోవాలని అన్నారు. పత్తి దత్తుడు, మట్టపర్తి పరమేశ్వరరావు, మోకా నాగేశ్వరరావు, సరెళ్ళ సత్యనారాయణ, అత్తిలి వెంకటేశ్వరరావు, భావన త్రిమూర్తులు, కుసుమ శ్రీను, నారిన వెంకటరామారావు, పొట్టుపోతు స్వామినాయుడు, కాండ్రేగుల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధే ప్రధానం

- ఎమ్మెల్యే చినరాజప్ప



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన ఉత్తమ సేవలు అందించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని, ఈ విషయంలో అధికారులు గతంలో అవలంబించిన తీరు మార్చుకుని ప్రజల పక్షాన పనిచేయాలని ఎమ్మెల్యే చినరాజప్ప అధికారులకు సూచించారు. గురువారం ఉదయం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఆర్డీఓ జె.సీతారామారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనుల విషయంలో శాఖల వారీగా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గత ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించి అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని, ప్రజల అవసరాలు తీర్చడంలో పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. పెద్దాపురం పురపాలక సంఘం పరిధిలో శతాబ్ది పార్కు, రోడ్డు డివైడర్ల మధ్య సెంట్రల్ లైటింగ్, డివైడర్ల మధ్యలో మొక్కలు నాటాలని అధికారులకు ఆదేశించారు. సామర్లకోట పట్టణంలో త్రాగునీటి సమస్య పరిష్కరించే దిశగా మున్సిపల్ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని అన్నారు. కాపు కళ్యాణ మండపం పనులు పూర్తి చేసే విధంగా పనులు చేపట్టాలన్నారు. ఆర్&బి అధికారులు పెద్దాపురం నుంచి రాజానగరం, పెద్దాపురం నుంచి జగ్గంపేట వెళ్ళే ప్రధాన రహదారుల నిర్మాణ విషయంలో చర్యలుతీసుకోవాలన్నారు. అభివృద్ధి పనులకు సంబంధించి నిధులు తీసుకువచ్చే బాధ్యత తనదని, ఎమ్మెల్యే చినరాజప్ప తెలిపారు. పంచాయతీ రాజ్ శాఖ, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్, హౌసింగ్, టిడ్కో, ఆర్‌డబ్ల్యూఎస్ వంటి శాఖల పనితీరును ఆయా అధికారులను ప్రశ్నించి, సమీక్షించారు. తదనుగుణంగాచర్యలుతీసుకోవాలనిఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, పెద్దాపురం మండల టిడిపి అధ్యక్షులు కొత్తెం వెంకట శ్రీనివాసరావు, గుడా మాజీ డైరెక్టర్ ఎలిశెట్టి నాని, సర్పంచ్ మొయిళ్ళ కృష్ణమూర్తి, జిల్లా పరిషత్ సిఇఓ ఎ.శ్రీరామచంద్రమూర్తి, ఇరిగేషన్ ఎస్ఇ శ్రీనివాస్, మున్సిపల్ కమీషనర్లు కె.వి.పద్మావతి, జె.రామారావు, హౌసింగ్ పిడిసత్యనారాయణ,తహశీల్దార్లు శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్, ఎలక్ట్రికల్ ఇఇ ప్రభాకర్,ఆర్&బిఇఇఆర్‌డబ్ల్యూఎస్ డిఇ, నియోజకవర్గం లోనిపలుశాఖలఅధికారులు,పలువురుటిడిపి నాయకులు, పాల్గొన్నారు.

## 16న కాకినాడ జిల్లా 'అరసం' ప్రథమ మహాసభ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) కాకినాడ జిల్లా శాఖ ప్రథమ మహాసభ ఈనెల 16వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు స్థానిక పి.ఆర్. ప్రభుత్వ కళాశాలలో జరుగుతుందని అరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల వీరభద్రరావు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మహాసభ కన్వీనర్ డా. వేదుల శ్రీరామశర్మ (శిరీష) సంచాలనంలో జరిగే సభకు కోనసీమ జిల్లా అరసం గౌరవాధ్యక్షులు దాట్ల దేవదానంరాజు అధ్యక్షత వహిస్తారు. ముఖ్య అతిథులుగా అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు సలహా మండలి సభ్యులు వల్లూరు శివప్రసాద్, విశిష్ట అతిథులుగా పి.ఆర్. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డా. బి.వి.తిరుపాణ్యం, అరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చెరుకుమల్లి సింగారావు పాల్గొంటారు. సభలో తూ.గో.జిల్లా అరసం అధ్యక్షులు పడాల వీరభద్రరావు, ప్రధాన కార్యదర్శి ఎస్.ఆర్. పృథ్వి, మహాసభ కో-కన్వీనర్, కోనసీమ జిల్లా అరసం అధ్యక్షులు గండి స్వామి ప్రసాద్, సాహితీ విశ్లేషకుడు బొల్లోజు బాబా, రచయిత్రి పి.పద్మజావాణి, ఆత్మీయ అభిభాషణ చేస్తారు. ఈ సందర్భంగా కవి సమ్మేళనం, కవితల పోటీల విజేతలకు బహుమతి ప్రదానం జరుగుతుంది.

## అన్న, వస్త్ర దానం చేసిన డిప్యూటీ కమిషనర్



**కాకినాడ, మేజర్ న్యూస్ :** దేవాదాయశాఖ డిప్యూటీ కమిషనర్ మేడేపల్లి విజయరాజు గురువారం కరప మండలం నడకుదురులోని జనావళి అనాథ వృద్ధాశ్రమంలో ఉంటున్న 15 మంది వృద్ధులకు అన్నదానం చేశారు. నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. అదేవిధంగా వారికి నగదు సాయం చేశారు. వీరిలో పలువురికి పిల్లలు ఉన్నా ఇక్కడ వదిలేయడం పట్ల విచారం వ్యక్తం చేశారు. దేవాదాయశాఖ ఆధ్వర్యంలో పలు సత్రాలు నిర్వహిస్తున్నామని, రాజమండ్రిలో ఇలాంటి వారికోసం గౌతమీ జీవకారుణ్య సంఘం నిర్వహిస్తున్నామని డి.సి. విజయరాజు తెలిపారు. ఎవరైనా అనాథలు ఉంటే తమను సంప్రదిస్తే వారికి ఆశ్రయం కల్పిస్తామన్నారు. ఈ జనావళి నిర్వాహకుడు శ్యామ్ ను అభినందించారు. వృద్ధులను చిన్నచూపు చూడకూడదని, వారిని సమాజ వారసత్వ సంపదగా చూడాలి అన్నారు. విధి వక్రీకరించి వారు ఇక్కడ చేరారని, వారిని దాతలు ఆదుకోవడం ఆనందంగా ఉంది అన్నారు. తమ శాఖకు చెందిన జాయింట్ కమిషనర్, ద్వారకాతిరుమల ఇవో వేంద్ర త్రినాధరావు ప్రతి సంవత్సరం ఇక్కడే దీపావళి నిర్వహించుకోవడం తనకు స్ఫూర్తినిచ్చింది అన్నారు. తాను కూడా తరచూ ఇక్కడ వచ్చి వీరికి సహకారం అందిస్తాను అన్నారు. దాదాపు గంటకు పైగా ఆయన వారితో గడిపారు. పండ్లు అందజేసారు. కార్యక్రమంలో ఆశాఖ ఇన్‌స్పెక్టర్ వడ్డి ఫణీంద్ర కుమార్, ఈవోలు చీమలకొండ వెంకటరమణమూర్తి, వడ్డాది సత్తిబాబు, కే.తిరుమల రవితేజ, డి.శ్రీనివాసరావు, సామాజిక సేవా కార్యకర్త బేరి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ముద్దాడ రవిచంద్రకు ఎపిఎన్‌జిజివో అసోసియేషన్ అభినందనలు







**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు పర్సనల్ సెక్రటరీ టు చీఫ్ మినిస్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ముద్దాడ రవిచంద్రకి ఏపీఎన్‌జిజివో అసోసియేషన్ శుభాకాంక్షలు తెలియజేసింది. ఏపీఎన్‌జిజివో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.వి.శివారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పురుషోత్తం నాయుడు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.వి.రమణ, పసుపులేటి శ్రీనివాసు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు గుద్దటి రామమోహన్‌రావు, జిల్లా కార్యదర్శి పేపకాయల వెంకటకృష్ణ, సహాధ్యక్షులు మట్టపర్తి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు పాలపర్తి మూర్తి బాబు, సరెళ్ళ చంద్రరావు, కే.ఎన్.వి. ప్రసాద్, జిల్లా ట్రెజరీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పాము శ్రీనివాస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు పర్సనల్ సెక్రటరీ టు చీఫ్ మినిస్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ముద్దాడ రవిచంద్రకి శుభాకాంక్షలు తెలియజేశారు.

కందుల దుర్గేష్‌కు ఎపిఎన్‌జిజివో అసోసియేషన్ శుభాకాంక్షలు :

నూతనంగా ఎన్నిక కాబడిన ఆంధ్రప్రదేశ్ మినిస్టర్ కందుల దుర్గేష్ కి ఏపీఎన్‌జిజివో అసోసియేషన్ శుభాకాంక్షలు తెలియజేసింది. ఏపీఎన్‌జిజివో అసోసియేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు గుద్దటి రామమోహన్‌రావు, జిల్లా కార్యదర్శి పేపకాయల వెంకటకృష్ణ, సహాధ్యక్షులు, మట్టపర్తి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు పాలపర్తి మూర్తిబాబు నూతనంగా ఎన్నిక కాబడిన ఆంధ్రప్రదేశ్ మినిస్టర్ కందుల దుర్గేష్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఈనెల 19న రైతులు ఆర్బీకే లలో నమోదు చేసుకోవాలి

**అంబాజీపేట,మేజర్ న్యూస్ :** నాఫెడ్ కొబ్బరి కొనుగోలు కేంద్రంలో కొబ్బరిని విక్రయించే రైతుల వివరాలను ఆయా గ్రామాల్లో ఉన్న ఆర్బీకేల్లో ఈ నెల 19వ తేదీ నుంచి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఏపీ ఆయిల్ ఫెడ్ మేనేజర్ యు. సుధాకరరావు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ప్రకటనలో వివరించారు. ఏపీ ఆయిల్ ఫెడ్ ఎండీ చావెల బాబురావు ఆదేశాల మేరకు జూలై 1వ తేదీ నుండి నాఫెడ్ కొబ్బరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నామన్నారు. ఆర్బీకేల్లో నమోదు చేసుకున్న రైతుల వద్ద నుంచి మాత్రమే కొబ్బరిని కొనుగోలు చేస్తామన్నారు.

ఆర్బీకేల్లో నమోదు చేసుకున్న రిజిస్ట్రేషన్ ఫారమ్ తప్పనిసరిగా ఉండాలన్నారు. అయితే ప్రభుత్వ నిబంధనల మేరకు కొబ్బరి తేమ శాతం, దుమ్ము ధూళి తదితర అంశాలను రైతులు పాటించాల్సి ఉందన్నారు. మిల్లింగ్ కోప్రాకు రూ.11,120, బాల్ కోప్రాకు రూ.12 వేలమద్దతుధరగాప్రభుత్వం నిర్ణయించిందన్నారు. నెలలో ఎకరానికి 2 బస్తా కొబ్బరిని అనుమతిస్తామన్నారు. జనవరి నుండి జూన్ వరకు కొబ్బరి కొనుగోలు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## ప్రభుత్వ, ప్రైవేట్ ఐటిఐలలో శిక్షణ పొందుచున్న చివరి ఏడాది విద్యార్థులు

-ప్రముఖ కంపెనీల క్యాంపస్ ఉద్యోగాల నియామకాల్లో 62 మంది ఎంపిక

-ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ ప్రిన్సిపాల్ ఎల్‌అర్‌అర్ కృష్ణన్



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఐటిఐలలో శిక్షణ పొందుచున్న చివరి ఏడాది విద్యార్థులకు వివిధ కంపెనీలు నిర్వహించిన క్యాంపస్ ఉద్యోగాల నియామకాల్లో జిల్లాకు చెందిన 62 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ ప్రిన్సిపాల్ ఎల్ అర్ అర్ కృష్ణన్ తెలిపారు. గురువారం స్థానిక జిల్లా పారిశ్రామిక శిక్షణ సంస్థ ప్రాంగణం లో జిల్లా ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్, వికాస సంయుక్త ఆధ్వర్యంలో ఏపిఎస్ఎస్డీసి, టాటా స్ట్రీవ్ ప్రాజెక్ట్ తదితర ప్రముఖ కంపెనీలు శిక్షణ పొందుతున్న ప్రభుత్వ ప్రైవేటు పారిశ్రామిక సంస్థ విద్యార్థులకు ఉద్యోగాల అవకాశాలను కల్పించి నియామకపు ధ్రువ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎల్ అర్ అర్ కృష్ణన్ మాట్లాడుతూ డైరెక్టర్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ వారి ఆదేశానుసారం, ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ, రాజమహేంద్రవరం నందు ఈరోజు ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఐటిఐ ల లో శిక్షణ పొందుచున్న చివరి ఏడాది విద్యార్థులకు వివిధ కంపెనీలు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలకు 96 మంది విద్యార్థుల హాజరయ్యారని వీరిలో 62 మంది విద్యార్థులకు ఆయా కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించి నియామక పత్రాలు అందించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా శ్రీజి బాలాజీ ట్రేడ్స్ నందు ఎలక్ట్రీషియన్లు 9 మంది, ఫిట్టర్ 1, ఆర్ అండ్ ఏసి 2, కియో మోటార్స్ కంపెనీ ఎలక్ట్రీషియన్లుగా 9 మంది, ఫిట్టర్ మ్యాన్ కింద 4 గురు, షాసైన్ కంపెనీ కంప్యూటర్స్ నందు శిక్షణ పొందుతున్న వారు 7 మంది, ఎలక్ట్రీషియన్ ఒకటి, డ్రెస్ మేకింగ్ 2, ఇష్యూ మోటార్ కంపెనీ ఎలక్ట్రిషన్ 6 గురు, ఫిట్టర్ 6 గురు ఎంపిక కాగా, క్యాంపస్ సెలక్షన్ హాజరైన వివిధ కంపెనీలు మరో 15 మందికి ఉద్యోగ అవకాశాలను కల్పించి నియామక పత్రాలు అందజేసాయన్నారు. మొత్తం 62 మంది విద్యార్థులకు ఉద్యోగ నియామకాలు ఆయా కంపెనీలు అందించి నియామకపు ధృవ పత్రాలను అందించాలని ఆయన పేర్కొన్నారు. క్యాంపస్ ఎలక్షన్ కార్యక్రమానికి 15 కంపెనీ లు హాజరు అయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి కె . హరి చంద్ర ప్రసాద్, శిక్షణ అధికార బి. శివశంకర్, ప్రముఖ కంపెనీ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు

## క్యాన్సర్ వ్యాధి నివారణ చర్యలపై శిక్షణ తరగతులు




**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** క్యాన్సర్ వ్యాధి నివారణ చర్యలపై శిక్షణ తరగతులు సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ ప్రారంభించారు. స్థానిక ఏరియా హాస్పిటల్ నందు జూన్ 13 నుండి జులై 13 వరకు రామచంద్రపురం డివిజన్ మరియు కొత్తపేట డివిజన్లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,మరియుపట్టణ ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులకు, ఎంఎల్‌హెచ్‌పి /సిహెచ్‌ఓ,ఏఎన్ఎంలకు క్యాన్సర్‌వ్యాధినివారణచర్యలపైశిక్షణ తరగతులు నిర్వహించనున్నారు.

## అభివృద్ధిపై దృష్టి పెట్టండి

- ఎమ్మెల్యే ఆనందరావు



**అల్లవరం, మేజర్ న్యూస్ :** అమలాపురం శాసనసభ్యులుగా ఎన్నికైన అయితాబత్తుల ఆనందరావుని గురువారం అల్లవరం ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్, పంచాయతీ కార్యదర్శులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ అల్లవరం మండలంలో అభివృద్ధిపై దృష్టి పెట్టాలని, గ్రామాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్, కార్యదర్శులు సత్యనారాయణ, రాజ్ మోహన్, శ్రీనివాస్, శ్రీ రామచంద్ర మూర్తి, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం రక్షణకు ఉద్యమం : తాటిపాక మధు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకాన్ని కావాలనే నిర్వీర్యం చేస్తున్నారని పొమ్మన లేక పొగబెట్టే చందంగా ఉపాధి హామీ పథకం నిధులు కోత విధించి ఉపాధి కూలీలకు ఉపాధి పథకాన్ని దూరం చేస్తున్నారని, ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తే బీజేపీ కి పతనం తప్పదని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక మధు హెచ్చరించారు. గురువారం సామర్లకోట, పెద్దాపురం మండలం రాగంపేట, కాకినాడ రూరల్ కొవ్వాడా, చీడిగ గ్రామాల్లో పర్యటించి ఉపాధి కూలీలతో సమావేశమై వారి ఇబ్బందులను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం కూలీలనుంచి సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి కోపం వచ్చి నప్పుడల్లా ఉపాధి పథకాన్ని ఎత్తి వేస్తామని అంటున్నారని, గ్రామాల్లో ఉన్న పెత్తందారులు కూడ అదేమాట పలుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితిలో ఈ పథకం రద్దు అవ్వకుండా పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఉపాధిహామీని కాపాడు కుంటేనే కార్మికులకు ఎంతో కొంత మేలు జరుగుతుందన్నారు. ఉపాధి కార్మికులకు 2వందలకు పని రోజులు పెంచాలని, కూలి రేట్లు రూ. 6వందలకు పెంచాలని, ఫే స్లిప్ గతంలో ఇచ్చే విధానంగా ఇప్పుడు కూడ ఇవ్వాలని, కార్మికులు ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే వారికి రూ. 5లక్షల భీమా ఇవ్వాలని డిమాండ్ చేశారు. చాలా గ్రామాలలో మెడిసిన్ కిట్లు కూలీలకు ఇవ్వడం లేదని. అన్ని గ్రామాలకు మెడికల్ కిట్లు అందించే ఏర్పాట్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి జిల్లా నాయకులు కె బోడకొండ , పీ సత్యనారాయణ , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అప్పలరాజు, రామకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు శ్రీనివాసు, వరలక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న హుండీ ఆదాయం రూ.96.98 లక్షలు



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్:** కోనసీమతిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించారు. 28 రోజులు కాలానికి రూ.96,98,077 లక్షలు, బంగారం 33 గ్రాములు, వెండి 580 గ్రాములు, విదేశీ కరెన్సీ నోట్లు, విశ్వేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.2.53.803 లక్షలు సమకూరాయి. ఈ లెక్కింపు కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ భూపతిరాజు కిషోర్‌కుమార్, పర్యవేక్షణ అధికారి అసిస్టెంట్ కమిషనర్‌డి.నాగమల్లేశ్వరరావు, ఈవో కామేశ్వరరావు, సిబ్బంది ఉన్నారు.

## ఎమ్మెల్యే ఆనందరావుకు శుభాకాంక్షలు



**అంబాజీపేట,మేజర్‌న్యూస్ :** అమలాపురం ఎమ్మెల్యేగా అయితాబత్తుల ఆనందరావు భారీ మెజార్టీతో గెలుపొందిన శుభ సందర్భంగా సీనియర్ టిడిపి నాయకులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్‌సి సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి పెదపూడి శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీనివాసరావుతోపాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పొలమూరి ధర్మపాల్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి బత్తుల ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే బండారును సత్కరించిన కూటమి నాయకులు



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** ఇటీవల జరిగిన ఎన్నికలలో కొత్తపేట ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందిన బండారు సత్యానందరావు ను అంబాజీపేట కు చెందిన కూటమి నాయకులు గురువారం సత్కరించారు. ఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఆయనను కలిసి శాలువా పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు గణపతి వీరరాఘవులు, బొంతు గంగాధరరావు, కొర్లపాటి గోపి, మైపాల తాతాజీ, సుంకర పేరయ్యనాయుడు, గుత్తుల చంటి, రవణం రాము, సూదాబత్తుల రవి, పత్తి చంటి, వర్రే చింతన్న, బిక్కిన వీరన్న, గునిశెట్టి శ్రీ ను, సూదాబత్తుల శ్రీ ను, నరసయ్య, కుంపట్ల నాయుడు తదితరులు ఉన్నారు.

## క్యాన్సర్ రోగులకు మెరుగైన వైద్య సేవలపై శిక్షణ






**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో వివిధ రకార క్యాన్సర్ రోగులను గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా వైద్యాధికారులకు అవగాహన కల్పించడం జరుగుతుందని అల్లూరి సీతారామరాజు జిల్లా డిఎం అండ్ హెచ్‌ఓ సి.జమల్ భాష పేర్కొన్నారు. రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో గురువారం ఏజెన్సీలోని 18 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన వైద్యాధికారులు, యం.యల్.హెచ్.పి. లతో వివిధ రకాలైన క్యాన్సర్ వ్యాధులను గుర్తించే విధంగా డిఎంహెచ్‌ఓ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎం అండ్ హెచ్‌వో జమల్ భాష మాట్లాడుతూ క్యాన్సర్ హెడ్స్ ఆన్ ట్రైనింగ్ ద్వారా వివిధ రకాల క్యాన్సర్ రోగులను గుర్తించి, ఆయా వ్యాధులకు వైద్య సేవలు అందించే విధంగా మూడు బ్యాచులుగా విభజించి తొమ్మిది రోజులపాటు వైద్యాధికారులకు, యం. యల్ హెచ్ పీ లకు శిక్షణ ఇస్తారని ఆయన తెలిపారు. ఈనెల 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు మొదటి బ్యాచ్ కి, 18 వ తేదీ నుండి 20వ తేదీ వరకు రెండో బ్యాచ్ కి, 24 వ తేదీ నుండి ఈనెల 26వ తేదీ వరకు మూడో బ్యాచ్‌కి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఒక్కొక్క బ్యాచ్ కి మూడు రోజులపాటు క్యాన్సర్ బాధితులను గుర్తించే విధంగా సంబంధిత అధికారులతో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ శిక్షణలో షుగరు, గుండె వ్యాధులకు సంబంధించిన రోగులను గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని క్యాన్సర్, షుగర్, గుండె వ్యాధులతొ బాధపడుతున్న రోగులను గుర్తించి ముందుగా వైద్య పరీక్షలు చేసి ఆయా వ్యాధులకు మెరుగైన వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలోని క్యాన్సర్, షుగర్, గుండె వ్యాధులు నిర్మూలించే విధంగా వైద్య ఆరోగ్యశాఖ పర్యవేక్షించడం జరుగుతుందని ఆయన తెలిపారు. తొమ్మిది రోజులపాటు వైద్యాధికారులు రమణారావు, జి. దిశాజ్ మూడు బ్యాచ్‌లకు తొమ్మిది రోజులపాటు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఎం అండ్ హెచ్‌ఓ జి.శిరీష, యం.పి.హెచ్.ఓ.పీటర్,రత్నప్రసాద్, వైద్యాధికారులు, ఎం.ఎల్.హెచ్.పి. లు పాల్గొన్నారు.

## ఎంపిడివో గా జి.వి. సరోవర్ భాధ్యతలు



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా జి.వి. సరోవర్ గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. అల్లవరం ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తూ అంబాజీపేట బదిలీపై వచ్చారు. ఇక్కడ ఇన్ చార్జి ఎంపీడీవోగా కె.వరలక్ష్మివిధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారుల సహాయ సహాకారంతో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. అంతకుముందు ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావును ఎంపీడీఓ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన సరోవర్‌కు ఈఓపీఆర్డీ బి. మమత, ఎంఈఓలు కె. వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్, అధికారులు స్వాగతం పలికారు.